www.freegurukul.org
(Values, Skill Based Education In Digital)

# ఈ కార్డును తీసుకున్నారా?




Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators.
We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

పాత మ్యాగ్నెటిక్ స్ట్రిప్ ఉన్న కార్డులు పనిచేయడం మానేశాయి. వాటి స్థానంలో చిప్ ఉన్న క్రెడిట్, డెబిట్ కార్డులు వినియోగదారులకు ఇప్పటికే అందాయి. వాటిలోనూ ఇప్పుడు కొత్తగా నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ (ఎన్ఎఫ్సీ) కార్డులు అందుబాటులోకి వచ్చాయి. మరి మీరు వాటిని తీసుకున్నారా?

ఏదైనా కొన్న తర్వాత పాయింట్ ఆఫ్ సేల్స్ (పీఓఎస్) యంత్రంలో కార్డును స్వైప్ చేసి, పిన్ను నమోదు చేస్తే ఆ లావాదేవీ పూర్తయినట్లే. దీనికి భిన్నంగా కార్డును స్వైప్ చేయాల్సిన అవసరంగానీ, పిన్ను నమోదు చేయాల్సిన అవసరం లేకుండానే కార్డును అలా పైన తాకిస్తే చాలు. వెంటనే చెల్లింపు పూర్తవుతుంది. ప్రస్తుతానికి ఈ కార్డును రూ.2,000 విలువ వరకూ అనుమతిస్తున్నారు. అంతకుమించి చెల్లింపు జరిపినప్పుడు పిన్ నమోదు చేయాల్సిందే.

సాధారణ కార్డులతో పోలిస్తే ఇవి అత్యంత సురక్షితం. కార్డును స్వైప్ చేయాల్సిన, పిన్ను పేర్కొనాల్సిన అవసరం ఉండదు. కాబట్టి, కీలకమైన సమాచారం బయటకు వెళ్తుందనే భయం ఉండదు. పైగా కార్డు మీ చేతిలోనే ఉంటుంది. 4 సెంటీమీటర్ల దూరం నుంచే కార్డును గుర్తించి, అవసరమైన లావాదేవీని పీఓఎస్ పూర్తి చేస్తుంది.

సాధారణంగా ఒక కార్డు లావాదేవీ పూర్తి కావాలంటే.. 30 సెకండ్ల వరకూ సమయం పడుతుంది. దీనిద్వారా కేవలం మూడు సెకండ్లలోనే లావాదేవీని పూర్తి చేయొచ్చు. బిల్లు చెల్లింపు కోసం ఖాతాదారులు అధికంగా ఉన్నప్పుడు దీనివల్ల వ్యాపారులకు, వినియోగదారులకూ ఎంతో సమయం కలిసొస్తుంది.

ఎలా తీసుకోవాలి?

ఇటీవల చాలా బ్యాంకులు తమ ఖాతాదారులకు కొత్త కార్డులను జారీ చేస్తున్నాయి. అందులో ఎక్కువగా ఈ ఎన్ఎఫ్సీ ఆధారిత కార్డులే ఉంటున్నాయి. మీకు వచ్చిన కార్డు అలాంటిదో కాదో చూసుకోండి. దీనికోసం కార్డుపై 'వై-ఫై' తరహాలో ఒక గుర్తు ఉంటుంది. దాన్ని బట్టి, అది కాంటాక్ట్లెస్ కార్డుగా గుర్తించవచ్చు. ఒకవేళ లేకపోతే.. వెంటనే ఆ కార్డు కావాలని మీ బ్యాంకును అడగండి.

**- టీఆర్ రామచంద్రన్**, గ్రూప్ కంట్రీ మేనేజర్, వీసా